# ఎన్నికలలో ఓటర్లకు డబ్బు పంచుతున్న వ్యక్తిపై కేసు నమోదు

- నార్నూర్ ఫ్లయింగ్ స్క్వాడ్ ఫి ర్యాదుతో నార్నూర్ పోలీస్ స్టే షన్‌లో కేసు
- ఎన్నికల నియమాలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు
- రూ 10 వేలు స్వాధీనం నార్నూర్ సిఐ అంజమ్మ

9లో




ప్రజాజ్యోతి

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం 11-12-2025 | పేజీలు: 16


# గ్రామీణ రాజకీయ తుఫానులో నేడు అగ్ని పరీక్ష!





మంచిర్యాల జిల్లా గ్రామీణ పల్లెల్లో నెలలుగా మండి,మండి,మంటున్న పంచాయతీ ఎన్నికల సమరం నేడు ఫైనల్ రౌండ్‌లోకి దూసుకెళ్తోంది. హాజీపూర్, లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల్లోని గ్రామపంచాయతీలలో స్వతంత్రులు, పార్టీ ఆశ్రితులు, వర్గపోరు, దగ్గరి బంధుత్వాలు అన్నీ కలిసిపోయిన అస్తవ్యస్త రాజకీయ దృశ్యం ఇన్నాళ్లుగా కనిపించింది. ఇప్పుడు ప్రజలే ఈ రాజకీయ డోలాయమానానికి ముగింపు పలకబోతున్నారు.

మంచిర్యాలరూరల్ డిసెంబర్10(ప్రజాజ్యోతి)

10లో

**ఓటు ఒక గీతగీస్తే గెలుపు ఓటములు మారే రోజు**

శాసన సభ ఎన్నికలు ఎలా ఉంటాయో పంచాయతీ ఎన్నికలు అలా ఉండవు.ఇక్కడ వ్యక్తిత్వం,గ్రామానికి చేసిన సేవ,కుటుంబ పరమైన అనుబంధాలు,ఎవరు ఎవరితో ఉన్నారు,ఎవరు ఎవరిని దెబ్బతీశారు,ఎవరు ఎవరి మీద పగ పెట్టుకున్నారు .ఇవే ఓట్లు తేల్చేస్తాయి.ఈరోజు ప్రజల చేతిలో ఉన్న ఓటు గుర్తు,అభ్యర్థుల రాజకీయ భవిష్యత్తును తీర్పు చెబుతుంది. నిన్నవరకూ 'అన్న', 'తమ్ముడు', 'మామ', 'బావ' అని పలకరించుకున్న వారు నేడు బూత్ ఎదుటే ఒకరికొకరు ఎదురెదురై నిలబడే సమయం.

# అమెజాన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసం చేసిన మహిళ అరెస్టు

- నలుగురి మోసం చేసిన మహి ళ, 2.25 లక్షలు వసూలు
- వికాస్ యోజన కార్యాలయం పేరుతో మోసం చేస్తున్న మహిళ
- బాధితుల ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన మోసం
- బాధితులు ఎవరైనా నిర్భ యంగా పోలీసులను సంప్రదిం చవచ్చు
- వన్ టౌన్ సీఐ బి సునీల్ కుమార్

10లో




# పంచాయితీ ఎన్నికలకు పోలీసు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి

- 936 సిబ్బందితో మొదటి విడ త ఎన్నికలకు పోలీసు బందో బస్తు
- మొదటి విడతలో ఆరు మండ లాలలో గ్రామపంచాయతీ ఎన్నికలు
- పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అ మలు
- 38 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ ల లో స్పెషల్ పార్టీ బలగాలు, 10 షాడో పోలింగ్ స్టేషన్ కమ్యూ నికేషన్ వ్యవస్థ
- ఇప్పటివరకు జిల్లాలో 599 వ్యక్తులు బైండోవర్ 20 ఆయుధాల సేఫ్ డిపాజిట్
- బందోబస్తులో పాల్గొననున్న ఫారెస్ట్, టిజిఎస్పి, ఎసిటిపిసి సిబ్బంది
- పోలింగ్ స్టేషన్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్లస్టర్స్, రూట్ మొబైల్స్ లతో బందోబస్తు ఏర్పాటు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

9లో

# పోర్టబుల్ ఎక్స్‌రే ద్వారా టిబి గుర్తింపు సేవలు

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ అనిత**



**మంచిర్యాల ,10,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** జిల్లా లోని ప్రజలకు ఇకపై నుండి టిబి గుర్తుంపు సేవలు పోర్టబుల్ ఎక్స్ రే ద్వారా అందుబాటు లో వుంటాయని డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అనిత తెలిపారు. టిబి వ్యాధిని ప్రారంభంలోనే గుర్తించేందుకు జిల్లా కలెక్టర్ చోరవతో మంచిర్యాల్ జిల్లాకి పోర్టబుల్ ఎక్స్ రే మెషిన్ అందుబాటు లోకి వచ్చింధని ఈ పోర్టబుల్ ఎక్స్ రే క్షణాల్లో ఏ%×% టెక్నలాజితో టిబి లక్షణాలను గుర్తించి వారి మొబైల్ కి రిపోర్ట్ పంపిస్తుందని రోజుకి 50 నుంచి 60 మందికి రిపోర్ట్స్ గుర్తిస్తుందని తెలిపారు. 5జాతీయ క్షయ నియంత్రణలో భాగంగా తొందరగా వ్యాధిగ్రస్తులను గుర్తించడంలో తోడ్పడు కోసం ఫోర్ టేబుల్ ఎక్రే ను బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డాక్టర్ ఎస్ అనిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, క్షయ నియంత్రణలో ఫోర్ టేబుల్ ఎక్రే ద్వారా మారుమూల ప్రాంతాలలో పరీక్షలు చేయడము వ్యాధిగ్రస్తులను గుర్తించడము జరుగుతుందని దీనివల్ల ముందస్తుగా తొందరగా వ్యాధిగ్రస్తులను గుర్తించడం అవగాహన చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు దీనికోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి రేడియోగ్రాఫర్లు నియమించినట్లుఈ మిషన్ సహకార%శీ% తో జిల్లా లోని మారుమూల ప్రాంతాలలోని గిరిజన జనాభాకి ముందుగా టిబి గుర్తుంపు సేవలు చేపపడుతామని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డెమో వెంకటేశ్వర్లు, దిశా సిపిఎం రమేష్, డిపిసి సురేందర్, రాజేష్, సంతోష్, ఎన్‌టిఇపి సిబ్బంది మరియు ఎన్ ఎ సి పి సిబ్బంది మరియు డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ కార్యాలయ సిబ్బంది, డాక్టర్ సుధాకర్ నాయక్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీ విశ్వేశ్వర్ రెడ్డి మరియు రమేష్ సురేందర్ పద్మ డి పి హెచ్ ఎన్ ప్రశాంతి డిపిఓ సుమన్ సంతోష్ సిబ్బంది జాతీయ క్షయ నియంత్రణ సిబ్బంది బుక్కా వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి మరియు సిబ్బంది పాల్గొన్నారు

# అక్రిడేషన్‌కు సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులకు ఎన్నికల పాసులు జారీ చేయాలి

**టీయూడబ్ల్యూజే విన్నపం**



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 10 ప్రజా జ్యోతి:** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు లేకపోయినా ఎన్నికల పాసులు జారీ చేయాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజెయూ) ప్రతినిధి బృందం బుధవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ను కలిసి విన్నవించింది. జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా నూతన అక్రిడేషన్ కార్డులు జారీ కాకపోవడంతో జిల్లాలోని అనేక మంది వర్కింగ్ జర్నలిస్టులకు కార్డులు లేవని తెలిపారు. ఎన్నికల వార్తల కవరేజ్‌లో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేందుకు అక్రిడేషన్‌పై ఆధారపడకుండా పాసులు జారీ చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెంకటేష్ దోత్రే జర్నలిస్టులు అధికార వ్యవస్థతో సమన్వయంతో పని చేస్తున్నారని, అక్రిడేషన్ కార్డులు లేని జర్నలిస్టులకు కూడా ఎన్నికల పాసులు జారీ చేసే అంశంపై కమిషనర్‌తో మాట్లాడతానని తెలిపారు. అనంతరం తగిన సూచనలు ఎంపీడీఓలకు ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అక్రిడేషన్ కమిటీ సభ్యుడు ప్రకాశ్ గౌడ్, టీయూడబ్ల్యూజే (ఐజెయూ) జిల్లా కోశాధికారి ఆడప సతీష్, జిల్లా నాయకులు సురేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కేవలం 7 శాతం మాత్రమే బీసీలకు కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది



- పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలి
- రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**మంచిర్యాల ,10,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని, పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి మంచిర్యాల జిల్లా గ్రామ పంచాయతీ ఓటర్లకు విజ్ఞప్తి బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా పలు మండలాల లోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాల పాలనలో గ్రామ పంచాయతీలకు ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా గ్రామాల అభివృద్ధికి అడ్డుకుందని విమర్శించారు . గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని, కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని కేంద్ర ప్రభుత్వ నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తుంది తప్ప గ్రామాల అభివృద్ధి కోసం కాదన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన సర్పంచ్ అలాగే వార్డ్ మెంబర్లను గెలిపించి కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలని మరింత అభివృద్ధి చేసుకోవాలని కోరారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు కలిపిస్తామని చెప్పి తీరా ఎన్నికల వచ్చాక మంచిర్యాల జిల్లాలో కేవలం 7 శాతం బీసీలకు కేటాయించి బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.



# హిందువులనివాస మధ్య ప్రాతంలో మదరస నిర్మాణంకు ఎలాంటి పర్మిషన్ ఇవ్వవద్దు

**మంచిర్యాల ,10,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** హిందువులనివాస మధ్య ప్రాతంలో మదరస నిర్మాణంకు ఎలాంటి పర్మిషన్ ఇవ్వవద్దని హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు డా. రాజకిరణ్, ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రవీందర్ లు మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ ను కోరారు .మంచిర్యాల జిల్లా కేంద్రం లో లక్ష్మీ నగర్ రోడ్ నెంబర్ 5లో ఎలాంటి పర్మిషన్ లేకుండా హిందువులనివాస మధ్యలో ప్రాతంలో ఎలాంటి పర్మిషన్ లేకుండా మదరస నిర్మాణం కోసం పనులు చేస్తుండగా కాలనీ వాసులు అభ్యంతరం తెలిపి మున్సిపల్ కార్యాలయానికి వచ్చి కమిషనర్ కు బుధవారం వినతిపత్రం ఇచారు . హిందువుల ఇళ్ల మధ్యలో మసీదులు కానీ మదరాసాలు కానీ కడితే భావితరాలకు ఇబ్బందులు కలుగుతాయని తాము మున్సిపల్ కమిషనర్ ఆఫీసుకు తరలి రావడం జరిగిందని, హిందువులనివాస మధ్యలో ప్రాతంలో మదరస నిర్మాణం కు ఎలాంటి పర్మిషన్ ఇవ్వవద్దని కోరామని తెలిపారు .ఈ కార్యక్రమం లో హిందూ ఉత్సవ సమితి సభ్యులు అలాగే కలని వాసులు కండె బద్రి నారాయణ, రామగిరి శ్రీనివాస్, శ్రీరామ్, నర్మల స్వామి, దహగం ప్రేమ సాగర్, గజెల్లి వెంకటయ్య, దాహగం సాయిశ్రీ, జ్యోతి, రాధిక, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# వెబ్ కాస్టింగ్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ,10,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11వ తేదీన జరగనున్న మొదటి విడత పోలింగ్ లో భాగంగా వెబ్ కాస్టింగ్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ నిర్వహణను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి విడతలో జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరుగనున్న పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో గుర్తించిన 24 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అసభ్యకరంగా మాటలు, విద్వేషాలను ప్రేరేపిస్తున్న వివిధ యూట్యూబ్ ఛానళ్లపై, వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ**



**మంచిర్యాల ,10,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** సాయి ఈశ్వర చారి ప్రాణ త్యాగాన్ని, బిసి ఉద్యమాన్ని, తీన్మార్ మల్లన్నని, బిసి సంఘాలను, తెలంగాణ బిసి సమాజాన్ని అవహేళన చేస్తూ, అసభ్యకరంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో విద్వేషాలను ప్రేరేపిస్తున్న వివిధ యూట్యూబ్ ఛానళ్లపై, వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ, జిల్లా నాయకులు బుధవారం మంచిర్యాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాటప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని, రెడ్డి ప్రభుత్వం బిసిలను మోసం చేస్తున్న విషయంపై మనస్థాపానికి గురైన ఒక బీసీ బిడ్డ ప్రాణ త్యాగానికి పాల్పడిన తెలంగాణ బిసి ఉద్యమ మొదటి అమరుడు సాయి ఈశ్వర చారి మరణాన్ని అవహేళనగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే తెలంగాణ బీసీ చైతన్య రథసారది తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న బిసి ఉద్యమాన్ని తనదైన శైలిలో ముందుకు తీసుకెళుతున్న విషయాన్ని జీర్ణించుకోలేని కొంతమంది అగ్రవర్ణాల నాయకులకు ఊడిగం చేస్తున్న యూట్యూబ్ చానల్స్, వ్యక్తులు మల్లన్న పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, బీసీ ఉద్యమాన్ని కించపరిచేలా వ్యక్తిగత కక్ష సాధింపు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ బిసి సంఘాలను కించపరుస్తూ వీడియోలు చేస్తున్నారని, ఈ తెలంగాణ బిసి ఉద్యమాన్ని అవహేళనగా మాట్లాడుతూ, శునకానందం పొందుతున్నారని మండిపడ్డారు. అసభ్య పదజాలంతో, ప్రాణ త్యాగాన్ని కూడా కించపరిచే విదంగా మాట్లాడి, తెలంగాణ బిసి సమాజాన్ని, అసభ్యకరంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో విద్వేషాలను ప్రేరేపిస్తున్న కొన్ని యూట్యూబ్ ఛానల్స్ పైన, అలాగే తీన్మార్ మల్లన్న ని ఉద్దేశపూర్వకంగానే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న శంకర్ ఏ జర్నలిస్ట్ శంకర్ , మహేష్ గాడ్సే , శ్రావ్య , చిలుక ప్రవీణ్ , ఆది శ్రీనివాస్ , రాములక్క లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. బీసీ ద్రోహులను తెలంగాణ బీసీ సమాజం తరిమికొట్టుతుందని, ఎన్నడు లేని విధంగా ఈరోజు బీసీ వాదం బలపడిందఅంటే, దానికి నూరు శాతం తీన్మార్ మల్లన్న అని అన్నారు. వచ్చేది బీసీల రాజ్యాధికారమే అని, తెలంగాణ రాజ్యాధికార పార్టీ తోనే తెలంగాణ బహుజనుల బ్రతుకులు మారుతాయని, తెలంగాణ సమాజంలో తీన్మార్ మల్లన్న కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను ఓర్వలేకనే అమరుడైన సాయి ఈశ్వర చారి మరణాన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండారి చిరంజీవి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పాకాల దినకర్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు దాస్యపు దీపక్, సహాయక కార్యదర్శి పడాల శివతేజ, సోషల్ మీడియా ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎండి లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ముగ్గురు ఎమ్మెల్యేలు హైదరాబాద్ కే పరిమితం:బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి





**తాండూర్: డిసెంబర్ 10 ప్రజాజ్యోతి:** మంచిర్యాల జిల్లాలోని ముగ్గురు ఎమ్మెల్యేలు జిల్లాలోని ప్రజా సమస్యలను గాలికి వదిలేసి హైదరాబాద్ లోనే ఉంటున్నారని ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని అచులాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని బిజెపి అభ్యర్థి ఈర్ల స్వప్నని గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు పేరు మీద హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పబోతున్నారని బిజెపి అభ్యర్థులు సర్పంచ్ గా గెలుపొందబోతున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామపంచాయతీలో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ముగ్గురు ఎమ్మెల్యేలు వారి అనుచరులు భూములు కబ్జా చేస్తూ ఇసుక అమ్ముకుంటూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని అన్నారు. రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల ఏమాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి రామగౌని మహీధర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, రాష్ట్ర సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి, పులగం తిరుపతి, సర్పంచ్ అభ్యర్థులు కంబాల తిరుపతి, తర్మని ఈశ్వరి, మామిడి విగ్నేష్, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్ మండల కార్యదర్శి రాజేశం బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్, సీనియర్ నాయకులు చోక్కాల నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సర్పంచ్ ఎన్నికల విధుల్లో పాల్గొనే సింగరేణి ఉద్యోగులను ఆన్ డ్యూటీగా పరిగణించాలి

**జెట్టి శంకర్రావు, సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు, ఐఎన్టీయూసీ**



**మంచిర్యాల ,10,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** తెలంగాణ రాష్ట్ర స్థానిక సర్పంచ్ ఎన్నికల విధుల్లో పాల్గొనే సింగరేణి ఉద్యోగులను ఆన్ డ్యూటీగా పరిగణించాలని ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు డిమాండ్ చేశారు . ఐఎన్టీయూసీ యూనియన్ సమవేశం లో బుధవారం అయన మాట్లాడుతూ , స్థానిక సర్పంచ్ ఎన్నికల విధులు నిర్వహించడానికి దూర, మారుమూల ప్రాంతాలకు వెళ్లి ఎన్నో వ్యయ ప్రయాసలు పడుతూ, బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న సింగరేణి ఉద్యోగులను ఆన్ డ్యూటీకి బదులుగా స్పెషల్ లీవ్ వర్తింపజేయడం బాధాకరమని ఐఎన్టీయూసీ నాయకులు అన్నారు. లీవ్ అనే పదం ఉద్యోగి వ్యక్తిగత అవసరాల కోసం పనిచేయని రోజుల్లో వినియోగించుకునే సెలవులకు సంబంధించినదని కానీ, సింగరేణి యాజమాన్యం స్వయంగా ఎన్నికల నిర్వహణ కోసం డ్యూటీపై పంపుతున్న ఉద్యోగులకు స్పెషల్ లీవ్ వర్తింపజేయడంపై తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. స్పెషల్ లీవ్ కారణంగా ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు వార్షిక టోటల్ మాస్టర్స్‌లో పొందు పరచబడకపోవడం వల్ల ఆర్జిత లీవుల నష్టం, అలవెన్సులను, ప్రోత్సాహక ఇన్సెంటివ్ వంటి అనేక ప్రయోజనాలను నష్టపోతున్నారనట్లు తెలిపారు .ఈ విషయాన్ని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ దృష్టికి నేడు తీసుకెళ్లామని, వారు సంస్థ చైర్మన్ తో పాటు సంబంధిత ప్రభుత్వ అధికారులు, మంత్రుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి సింగరేణి ఉద్యోగులకు ఆర్థిక నష్టం కలగకుండా ఆన్ డ్యూటీ వర్తింపజేయడానికి కృషి చేస్తున్నట్టు జెట్టి శంకర్రావు వివరించారు. కార్యక్రమంలో కేంద్ర నాయకులు సి ఎచ్ భీమ్రావు, కలవేని శ్యామ్, గరిగస్వామి, తిరుపతి రాజు, పేరం రమేష్, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయెల్, చాట్ల అశోక్, ఐ.రెడ్డి తిరుపతి రెడ్డి, ల్యాగల శ్రీనివాస్, మనోజ్, ఆర్. గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలి.. మంచిర్యాల జిల్లా వైద్యాధికారి అనిత



**తాండూర్, డిసెంబర్ 10 : ప్రజాజ్యోతి:** వైద్య సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని మంచిర్యాల జిల్లా వైద్యాధికారి ఎస్ అనిత అన్నారు. తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలపైన వైద్యాధికారి, వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా సమయపాలన పాటించడం, గ్రామపంచాయతీ ఎన్నికల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం, పోలింగ్ స్టేషన్లలో వైద్య సిబ్బందిని అత్యవసర మందులతో ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో నియమించిన వైద్య సిబ్బంది ఉదయం 6 గంటలకి రిపోర్టు చేయాలని పోలింగ్ అయిన తర్వాత కౌంటింగ్ సమయమైన తర్వాత వరకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. యూనిఫామ్ లో ఉండాలని మొబైల్ ఫోన్లను తీసుకువెళ్లరాదని, స్థానిక ప్రజాప్రతినిధులతో దూరంగా ఉండాలని ఎన్నికల కోడ్ ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా 108 సిబ్బంది, ఆర్బీఎస్కే సిబ్బంది వైద్యుల వివరాలను అత్యవసరంగా వాడుకోవాలని తెలియజేశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు గర్భవతుల నమోదు, టీకాలు, అసంక్రమణ వ్యాధులు, కీటక జనిత వ్యాధుల నివారణ పైన దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యాక్సిన్, మందుల నిల్వలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఝాన్సీ, వైద్య సిబ్బంది, ఆశ ఆరోగ్య కార్యకర్తలు, డీపీవో ప్రశాంతి, సీహెచ్వో వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## స్వచ్ఛంద సేవా సంస్థల కవుల,కళాకారుల రౌండ్ టేబుల్ సమావేశ పోస్టర్ల ఆవిష్కరణ

**మంచిర్యాల ,10,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం ముందు బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఈ నేల 12 న ( శుక్రవారం) మంచిర్యాల పట్టణంలో బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చేరాల వంశీ ఆద్వర్యం లో నిర్వహించే బీసీ హక్కుల కోసం అమరుడైన సాయి ఈశ్వర చారి ఆశయసాధన సభ, విద్యార్థి సంఘాల, కులసంఘాల,ప్రజా సంఘాల, వివిధ రాజకీయ పార్టీల మరియు స్వచ్ఛంద సేవా సంస్థల కవుల,కళాకారుల రౌండ్ టేబుల్ సమావేశానికి సంబదించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా అధ్యక్షులు నారేడ్ల శ్రీనివాస్,పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షుడు తోట రాజేష్, బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు,జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ, టీవీయూవీ పట్టణ సహాయ కార్యదర్శి ప్రసాద్, బీసీ ఉద్యమ నాయకుడు సమయ్య మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సింగరేణి సేవా సమితి ఆవిర్భావ దినోత్సవం.

**మందమర్రి, డిసెంబర్ 10(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియాలోని సిమ్టాస్ కార్యాలయంలో సింగరేణి సేవా సమితి 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి సేవా సమితి ఏరియా అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ హాజరై ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. సేవా సమితి 25వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ మాట్లాడుతూ నేడు సింగరేణి సేవా సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తన చేతుల మీదుగా జరగడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతతో పాటుగా మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. అందులో భాగంగా సింగరేణి సేవా సమితి ద్వారా ఎంతో మంది యువతి యువకులకు, మహిళలకు ఎన్నో కార్యక్రమాల ద్వారా వారికి చేయుతనిస్తుందని అన్నారు. మహిళలకు కుట్టు శిక్షణ, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషన్ మరియు యువతీ యువకులకు కంప్యూటర్, పోలీస్, ఆర్మీ రిక్రూట్మెంట్ ఇలా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ వారి కాళ్ల పై వారు నిలబడేలాగా వారి కుటుంబాలకు ఆదాయం వచ్చేలాగా స్వయం ఉపాధి కల్పిస్తుంది అని అన్నారు. మహిళలు శిక్షణలో కుట్టిన ప్రతి వస్తువు ఇంటర్నేషనల్ నాంపల్లి ఎగ్జిబిషన్ హైదరాబాదు లో సేల్స్ చేసుకునే విధంగా స్టాల్ ను కూడా సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిందని అన్నారు. సింగరేణి సేవా సమితి ద్వారా నిర్వహించే కార్యక్రమాలను మహిళలు, యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పి.ఓ శంకర్, లేడీస్ క్లబ్ సెక్రటరీ మనీ, ట్రెజరర్ కవిత, సేవా మెంబర్స్ రజిత, సేవ కోఆర్డినేటర్ నెల్సన్, లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సభ్యులు, ఫ్యాకల్టీ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల లో స్వచ్ఛతా కార్యక్రమం

**జైపూర్ డిసెంబర్ 10 ప్రజా జ్యోతి:** జైపూర్ మండలంలో స్వచ్ఛత పై అవగాహన పెంపొందించేందుకు సింగరేణి విద్యుత్ పవర్ ప్లాంట్ లోని (సి ఐ ఎస్ ఎఫ్) సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిశుభ్రత ప్రాధాన్యం, పాఠశాల పరిసరాల శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సి ఐ ఎస్ ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ భరత్ నాయక్ అధ్యక్షతన వహించగా విద్యార్థులు స్వచ్ఛత కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పాఠశాల ప్రాంగణంలోని చెత్తను తొలగించారు, మొక్కల చుట్టూ శుభ్రపరిచించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో బాధ్యతా భావం, పరిశుభ్రతపై అవగాహన పెంచుతాయని పేర్కొన్నారు. పాఠశాల తరపున సిఐఎస్ఎఫ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ టీచర్ ఎన్. శ్యాంసుందర్, ఫిజికల్ డైరెక్టర్ ఎస్. గోపాల్, సిఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ భరత్ నాయక్, ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, సబ్ ఇన్స్పెక్టర్లు ఉమేష్ కుమార్, పదమ్ సింగ్, లైజన్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి గ్రామ రాజకీయాల్లో ఘర్షణ సర్పంచ్ అభ్యర్థి అదృశ్యం నేపథ్యంపై గ్రామ ప్రజల ఆందోళన





**మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 10 ప్రజా జ్యోతి:** శంకర్‌పల్లె గ్రామంలో సర్పంచ్ ఎన్నికల వేళ పెద్ద రాజకీయ చిచ్చు రేగింది. అధికారికంగా బరిలో ఉన్న సర్పంచ్ అభ్యర్థి అకస్మాత్తుగా కనిపించకుండా పోవడంతో గ్రామం మొత్తం ఆందోళనకర వాతావరణంలో మునిగిపోయింది. అభ్యర్థి కనిపించడం లేదని గ్రామస్తులు ఆగ్రహంతో నిరసనలు తెలిపిన సంఘటన పెద్ద సంచలనం రేపింది. ప్రత్యర్థి అభ్యర్థి వర్గం, కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రభావవంతులైన వ్యక్తులు కలిసి సర్పంచ్ అభ్యర్థిని 'అమ్ముడుపోయేలా' ఒత్తిడి తెచ్చారని సన్రోన్ పల్లె కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మల్లేష్ గ్రామస్తులు మండిపడుతున్నారు. ముఖ్యంగా మందమర్రి ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఇద్దరు మధ్య వర్తులుగా వ్యవహరించారన్న ఆరోపణలు వేడెక్కుతున్నాయి. ఈ ఆరోపణలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ, లోపలి కలహాలు బహిర్గతమవుతున్న ఈ పరిణామాల నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఒకే స్వరంతో డిమాండ్ చేస్తున్నారు. "పార్టీకి ద్రోహం చేసిన నేతలపై మంత్రి వివేక్ తక్షణ చర్యలు తీసుకోవాలి!" పార్టీ అభ్యర్థిని కనపడకుండా చేయడం, ప్రత్యర్థులతో కుమ్మక్కవడం, గ్రామ ప్రజల అభిమతాన్ని ధ్వంసం చేసేలా రాజకీయాలు ఆడటం వంటి ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. గ్రామస్తులు ఈ వ్యవహారంపై అధికార యంత్రాంగం, పార్టీ పెద్దలు వెంటనే దర్యాప్తు చేపట్టాలని కోరుతున్నారు. ప్రజల మద్దతు ఆధారంగా నిలబడాల్సిన ప్రజాప్రతినిధుల ఎన్నికలు ఇలా ప్రహసనంగా మారడం పట్ల గ్రామ పెద్దలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "గ్రామ భవిష్యత్తును తమ లాభాల కోసం బలి చేస్తున్న నాయకులను కఠినంగా ప్రశ్నించే సమయం వచ్చింది" అని ప్రజలు గళమెత్తుతున్నారు. శంకర్‌పల్లెలో రాజకీయ పరిస్థితి రోజురోజుకు మరింత ఉద్రిక్తంగా మారుతోంది. అభ్యర్థి కనిపించడంపై స్పష్టత వచ్చే వరకు గ్రామస్తుల ఆందోళనలు కొనసాగే అవకాశముంది. గ్రామస్తులు తెలుపుతున్నారు



## మందమర్రి పట్టణంలో మానవ హక్కుల అవగాహన ర్యాలీ

**మందమర్రి, డిసెంబర్ 10(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మదర్ తెరిసా పాఠశాల విద్యార్థులు ఈరోజు మానవ హక్కులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రిన్సిపల్ భువనేశ్వరి మాట్లాడుతూ, రాజ్యాంగం ప్రతిష్ఠించిన హక్కులు,విధుల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి అని అన్నారు. కులమత భేదాలు లేకుండా సమానత్వంతో జీవించేందుకు విద్యార్థుల్లో అవగాహన పెంచడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. ర్యాలీలో విద్యార్థులతో పాటు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.






# పోలింగ్ సిబ్బందికి పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 10, ప్రజా జ్యోతి 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని కెరమెరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణ పర్యవేక్షించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో సరిపడా కుర్చీలు, టేబుల్లు, వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని, మరోసారి బ్యాలెట్ పేపర్లను సరి చూసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద వరుస క్రమంలో వచ్చేలా క్యూ లైన్లు పాటించాలని, పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు తప్ప ఇతర వ్యక్తులు ఉండకూడదని, పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపు ప్రజలు గుంపులుగా ఉండకూడదని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి సమయానికి టీ, అల్పాహారం, భోజనం అందించే విధంగా మండల



పరిషత్ అభివృద్ధి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అంతకుముందు కెరమెరి మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది తరలింపు పై మండల పరిషత్ అభివృద్ధి అధికారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్, ఉప సర్పంచ్ ఎన్నిక జరిగే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, జోనల్ అధికారులు, స్టేజ్ - 2 ఆర్. ఓ. లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి పొమ్మన్నా పోటీలో చేతెల్లి వారు..

చెన్నూరు డిసెంబర్ 10(ప్రజాజ్యోతి): తన వివాదాలతో విసిగి మంత్రి వివేక్ పొమ్మని సిబ్బందితో మెడపట్టి బయటకు గెంటేసే ప్రయత్నం చేసిన కత్తరశాల గ్రామ సర్పంచ్ పోటీలో నిలబడిన చేతెల్లి వారి వ్యవహారం స్థానికంగా చర్చనీయం అయింది. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనుల కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయడం, రెండేళ్లుగా కత్తరశాల గ్రామంలో చేతెల్లి అధికారపార్టీ నేత శివరాత్రి సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు అమాయకులపై దాడికి పాల్పడడంతో పాటు వడ్ల కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న అక్రమాలపై పిర్యాదు చేసిన రైతులపై అక్రమ కేసులు బనాయించడమే కాకుండా గత కొన్నేళ్లుగా గ్రామంలో సృష్టిస్తున్న పలు వివాదాలను గురించి తెలిసిన మంత్రి వివేక్ వెంకటస్వామి పార్టీ మద్దతు ఇవ్వనప్పటికి సర్పంచ్ ఎన్నికల బరిలో తన సతీమణిని



నిలపడం ప్రస్తుతం కత్తరశాల గ్రామంలో విమర్శలకు తావిస్తోంది. తనను కాదని మరో వ్యక్తికి మద్దతు తెలపడాన్ని జీర్ణించుకోలేకనే తన సతీమణిని పోటీలో నిలిపి మంత్రికి వ్యతిరేక కార్యకలాపాల చేపడుతుండగా, వారి వివాదాలతో గ్రామంలో అల్లర్లు సృష్టిస్తున్న చేతెల్లి వారికి సరైన బుద్ధి చెప్పాలంటూ గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


# రోడ్డు లేని గ్రామం చూసి అవాక్కైనా, జిల్లా జనరల్ అబ్జర్వర్ ఐఎషా మస్రత్ ఖానం



ఖానాపూర్ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి ): ఖానాపూర్ నియోజకవర్గం లోని గిరిజన పెంబి మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నిక జరిగే అటవీకు గ్రామమైన యాపాలగూడ గ్రామపంచాయతీని జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్ అయేషా ఖానం ని సందర్శించారు. మంగళవారం పోలింగ్ సిబ్బంది నదిని దాటి పోలింగు స్టేషన్లకు చేరుకుని ప్రాంతాన్ని ఆమె స్వయంగా పరిశీలించి అవాక్కయ్యారు యాపాలగూడలో పోలింగ్ బూత్‌కి చేరుకునే మార్గంలో వాగు ఉండడం వల్ల, స్థానికంగా తయారు చేసిన థర్మాకోల్ పడవను ఉపయోగించి అత్యంత సిబ్బందిని సురక్షితంగా తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఏర్పాట్లను అబ్జర్వర్ సమగ్రంగా పరిశీలించి, సిబ్బంది ప్రయాణం ఎటువంటి ప్రమాదం లేకుండా జరుగాలన్న దిశగా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేడే మొదటి విడత పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, సిబ్బందికి రవాణా, భద్రత, కమ్యూనికేషన్ వంటి అన్ని ఏర్పాట్లు ఖచ్చితంగా సిద్ధంగా ఉండాలని ఆమె స్థానిక ఎన్నికల నిర్వాహకులకు ఆదేశించారు. నదిని దాటే ప్రాంతంలో తగినంత సిబ్బంది, లైఫ్ జాకెట్లు, సపోర్ట్ రోప్స్ వంటి ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది ఎటువంటి ఇబ్బంది లేకుండా బూత్‌లకు చేరుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎన్నికల జనరల్అబ్జర్వర్ అయేషా నస్రత్ ఖానం స్పష్టం చేశారు.

# పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోండి..

ఎంపీడీఓ ఆల్బర్ట్....



చింతలమానేపల్లి:డిసెంబర్ 10, (ప్రజాజ్యోతి న్యూస్ ): కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలం ఈనెల 11,12 వ తేదీలలో జిల్లాలోని పెంచికల్ పెట్ మండలం లో జరిగే రెండొవ విడుత ఎన్నికలలో భాగంగా అధికారులు పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ అల్బర్ట్ ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది,పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని పూర్తిగా వినియో గించుకుని తమ ఓటును నమోదు చేయవలసిందిగా కోరడమైనది. దీనిని వినియోగించటానికి ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ కాపీ మరియు ఓటర్ గుర్తింపు కార్డు ,ఆధార్ కార్డు తీసుకోవచ్చి ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# గూండా రాజకీయాలకు స్వస్థి పలికి మంచి నాయకుణ్ణి ఎన్నుకోండి

సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు...



చింతలమానేపల్లి:డిసెంబర్ 10,(ప్రజాజ్యోతి): కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలంలోని డబ్బా గ్రామ సర్పంచ్ అభ్యర్ధి కుంరం నారాయణ కి మద్దతుగా ప్రచారం నిర్వహించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బా గ్రామంలో గతంలో అధికారంలో ఉన్న నాయకులు గ్రామ అభివృద్ధిని పక్కకు పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ కేసులు నమోదు చేస్తున్నారని, ఈ సర్పంచ్ ఎన్నికలలో ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, బీజేపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీశ్రీ శ్రీ వీరాంజనేయ శివ సాయి ఆలయానికి ఎన్నారైల 1లక్ష 11 వేల విరాళం

ఖానాపూర్ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి): ఖానాపూర్ పట్టణంలో గల శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ ఆలయ అభివృద్ధికి ఖానాపూర్ కు చెందిన ఎన్నారై



దంపతులు ముజిగల వినిత వరప్రసాద్ లు 1,లక్ష 11వెల విరాళాలను అందజేసినట్లు ఆలయ అధ్యక్షులు కొక్కుల ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ మేరకు బుధవారం ఆలయాన్ని సందర్శించిన ఎన్నారై దంపతులకు అర్చకులు రామోజీల రామకృష్ణ శర్మ ప్రత్యేక పూజ నిర్వహించి ఆశీస్సులు అందజేశారు ఆలయ కమిటీ శాలువాతో సత్కరించారు బాబా భక్తులు ముజిగల సమీప బంధువు ముజిగల విలాస్ కుమార్ దంపతులు ఉన్నారు భారీ విరాళం అందించడం పట్ల ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ కొత్తపల్లి సురేష్ కుమార్ రాజా గంగన్న కరిపే శ్రీనివాస్ పరంకుశం శ్రీనివాస్ నిమ్మల శ్రీనివాస్ కౌట మహేష్ సంధ రాకేష్ తోట సుమిత్ కటకం శేఖరయ్య ఆలయ కమిటీ సభ్యులు తదితరులుపాల్గొన్నారు

# ఇటుకబట్టిని సందర్శించిన పీ ఎల్ యు రాష్ట్ర అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల

**నిర్మల్, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం చించోలి బి లో గల ఆర్. వి.ఆర్ ఇటుకబట్టిని సందర్శించిన ప్రవాసమిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల.ఈ ఇటుక బట్టీలో గత సోమవారం ఇటుకను ట్రాక్టర్ నుండి దింపి తిరిగి ఇటుక బట్టి వస్తుండగా ఒక మహిళా కార్మికురాలు మృతి చెందిన ఘటనను పురస్కరించుకొని నిజానిధారణ కోసం ఇటుకబట్టిని సందర్శించడం జరిగింది.సదరు మహిళ భర్త ట్రాక్టర్ను నిర్లక్ష్యంగా నడుపుతుండగా ప్రమాదవశాత్తు భానుమతి (30) పడి అక్కడికక్కడే మృతి చెందింది. ఆ మృతదేహాన్ని నిర్మల్ జిల్లాలోని పోస్టుమార్టం అనంతరం దహన సంస్కారాలు ఇక్కడే చేయడం జరిగింది ఆమె భర్త జగమంద్ ఒక్కడే ఉన్నాడు. ఇట్టి ఇటుక బట్టీలో అనేక మంది 14 ఏళ్ల లోపు బాలలు కార్మికులు పనిచేస్తూ ఉండడం గమనించి, జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ కు కాల్ చేసి సమాచారం అందించారు, అలాగే పని ప్రదేశంలో కార్మికులకు సరైన గృహ వసతి, కార్మికులకు ఎలాంటి రక్షణ లేదు, చిన్న పిల్లలకు, గర్భినిలకు అంగన్వాడి, ఏ ఎన్ ఎమ్ ద్వారా ఎలాంటి పోషకాహారం, మందులు అందడం లేదు, కార్మికులకు వెయ్యి ఇటుకలకు గాను 500



రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు, కనీస వేతనాలు బ్యాంకు ద్వారా చెల్లించడం లేదు, కాబట్టి కార్మిక శాఖ అధికారులు తక్షణం జిల్లాలోని అన్ని ఇటుక బట్టీలను స్పెషల్ డ్రైవ్ కింద ఇన్స్పెక్షన్ చేసి ఒడిశా, మహారాష్ట్ర వలస కార్మికులకు కనీస వసతులు కలిపించి, వారి హక్కులను కాపాడవలసిందిగా కోరారు.మృతుని కుటుంబానికి తక్షణమే మృతధనం సహాయం, చట్టపరంగా అందించేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.బట్టి యజమాని శేషాద్రి, వెంకట్ రెడ్డిలను కలిసి యూనియన్ నాయకులు సయ్యిద్ ఇల్యాస్ వివరాలు సేకరించి నివేదిక ప్రభుత్వానికి ఇవ్వనున్నారు.

# బిఎస్పీ బలపరచిన అభ్యర్థులను గెలిపించండి

**నిర్మల్, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు ఎన్నికల్లో బీఎస్పీ బలపరిచిన అభ్యర్థులను ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మీడియాతో బిఎస్పి నిర్మల్ జిల్లా అద్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ అన్నారు.ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే ప్రశ్నించే గొంతుకలను సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రజలు ఆలోచిస్తున్నారని జగన్ మోహన్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నిర్మల్ జిల్లా వ్యాప్తంగా బీఎస్పీ ఎన్నికలలో పోటీ చేస్తున్న బీఎస్పీ బలపరిచిన అభ్యర్థులను ఆదరించాలని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రజల విశ్వాసాన్ని కూడబెట్టుకొని ఎన్నికల్లో గెలిపించుకోవడమే తమ ప్రదాన ఏజెండా అని ఆయన ప్రకటించారు. ప్రజల మద్దతుతో విజయం సాధిస్తుందని ప్రజలు విశ్వాసం బిఎస్పికి ఉన్నదని తెలియజేశారు. మహనీ



యులు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్ ,మాన్యశ్రీ కాన్షీరాం ఆశయాల కోర్కై గెలుపు కోర్కై కృషి చేయాలని బిఎస్పి నాయకులకు,బహుజన వాదులకు కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నీలి జెండా ఎగురవేయుటకు కృషి చేయాలని కోరారు. నేడు బహుజనవాదుల గెలుపు నేటి సమాజానికి అవసరమని జగన్ మోహన్ అన్నారు, ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గదర్శిగా ప్రజల శ్రేయస్సు కోరకు పోటీ చేస్తున్న బీఎస్పీ గెలుపు ప్రజలకు గెలుపుగా కానున్నదని అన్నారు. వజ్రాయుధం లాంటి ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రశ్నించే గొంతుకలను గెలిపించుకోవాలని హితవు పలికారు, మేధావులు ఆలోచించి బిఎస్పీని ఆదరించాలని జగన్ మోహన్ కోరారు.

# గ్రామ అభివృద్ధి కోసం వస్తున్న బ్యాట్ గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించండి

**లక్ష్మణ చాంద, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):** నేడు జరుగుతున్న ఎన్నికలలో లక్ష్మణ చాంద ప్రజలకు తెలియజేయునది ఏమనగా గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందాలంటే అభివృద్ధి కోసం మీ ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి లక్ష్మణ చాంద గ్రామ సర్పంచుగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇండిపెండెంట్ అభ్యర్థి ఓస సుధారాణి మహేష్ అన్నారు. కోసమే నని లక్ష్మణ చాంద గ్రామస్తులు నన్ను ఆశీర్వదిస్తే నిరంతరం వారికి అందు బాటులో ఉండి గ్రామానికి ఏ అభివృద్ధి పనులు కావాలో తెలుసుకొని అందరి సహకారంతో ముందుకెళ్లి రాజకీయ పార్టీలకు అతీతంగా తారతమ్య బేధాలు లేకుండా పని చేసి అభివృద్ధి చేసి చూపిస్తా నని అన్నారు. మామామయ్య ఓస భీమన్న వారు అందించిన రాజకీయ స్ఫూర్తి తోనే సర్పంచ్‌గా పోటీ చేస్తున్నానని బ్యాట్ గుర్తుకు ఓటు వేసి నన్ను నా వార్డు సభ్యులను ఆశీర్వదించి మెజారిటీతో గెలిపించాలని కోరు విజ్ఞప్తి చేశారు.



# ఎస్సి ఎస్టీ కమిషన్ ని కలిసిన పాక్పట్ల గ్రామ దళిత రైతులు

**నిర్మల్, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా సోన్ మండలం పాక్పట్ల గ్రామానికి చెందిన దళిత రైతులని గ్రామ బహిష్కరణ చేయడం దుర్మార్గమని వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ని మరియు తెలంగాణ మానవ హక్కుల సంఘం కమిషన్ ని కలిసి బాధితులకు న్యాయం చేయాలని గ్రామ బహిష్కరణ చేసిన వీడీసీ పై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేయడం జరిగింది.



# ఎన్నికల విధులను అధికారులు ఉత్సాహంగా నిర్వహించాలి

- పెంబి గిరిజన మండలాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లా పోలీస్ అధికారులు

**ఖానాపూర్( పెంబి) డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే అధికారులు ఎటువంటి ఒత్తిడి లేకుండా, ఉత్సాహంగా తమ విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం పెంబి గిరిజనమండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, కౌంటర్లవారీగా సిబ్బందిని, వారికి కేటాయించిన సామాగ్రి తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి దశ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినమని వివరించారు. త్వరగా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తగు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రేపు ఉదయం సమయానికి పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని తెలిపారు. ఎన్నికల అనంతరం, వారికి అందించిన సామాగ్రి అంతటిని తిరిగి అధికారులకు అప్పజెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఏఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, ఆర్డిఓ రత్న కళ్యాణి, మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, డిఈఓ భోజన్న, తహసిల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మండల కేంద్రంలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిలల వెల్లడి**

**ఖానాపూర్ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):** తోలీ దశగ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం ఖానాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని, జిల్లా ఎస్పీ జానకి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు అందరూ ప్రశాంతంగా ఉండి, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కొరకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ఓపికగా ఉండాలని అన్నారు. అన్ని ఫారములను తప్పులు లేకుండా పూరిస్తూ, ఓటింగ్ సరళి వివరాలను పంపాలని చెప్పారు. ఓట్ల లెక్కింపు,ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియలు పారదర్శకంగా చేపట్టాలని అన్నారు. కౌంటర్ల వారీగా తిరుగుతూ, అన్ని పోలింగ్ ప్రతులు, ఫారములు, ఇతర ఎన్నికల సామాగ్రి ఆయా రూట్ల, పోలింగ్ కేంద్రాల వారిగా అందయో లేదో ఎన్నికల విధులు నిర్వహించబోయే అధికారులను అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు సమయానికి భోజనం అందించాలని అన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలను తీసుకున్నామని అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ పరిశీలనలో మండల ప్రత్యేక అధికారి (సిపిఓ) జీవరత్నం, డీఈవో భోజన్న, తహసిల్దార్ సుజాత, ఎంపీడీఓ రమాకాంత్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## నవోదయ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

నిర్మల్, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు ఈనెల 13 శనివారం రోజున జరగనున్న నవోదయ ఎంట్రెన్స్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ముదారపు పరమేశ్వర్ అన్నారు. బుధవారం నిర్మల్ డిఆర్సి లో జరిగిన చీఫ్ సూపర్డెంట్ల పునఃశ్చరణ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జవహర్ నవోదయ విద్యాలయ పరీక్షల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అనుమానాలను తావివ్వకుండా నిర్వహించాలని సూచించారు. ప్రతి ప్రొఫార్మా ను ఖచ్చితమైన సమాచారంతో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి రూమ్ను 24 మంది విద్యార్థులను కేటాయించాలని పేర్కొన్నారు. ఈ పరీక్ష ఉదయం 11:30 నుండి పగలు 1:30 వరకు జరుగునని ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించే ప్రసక్తి లేదని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, మెడికల్ సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారని వెల్లడించారు .కాగజ్ నగర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ ఆర్ కృష్ణ మాట్లాడుతూ నవోదయ పరీక్షను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. అనంతరం నవోదయ పరీక్ష నిర్వహణపై పవర్ ప్రెజెంటేషన్ చేశారు. ఈ పునఃశ్చరణ తరగతులకు జిల్లాలోని నవోదయ పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరిండెంట్లు హాజరయ్యారు.

## అతి పురాతన అన్నపూర్ణ మహాదేవ ఆలయం

**12న, కాలభైరవ వార్షికోత్సవం మహా అన్నదానం**

ఖానాపూర్ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి) :ఖానాపూర్ పట్టణం ఉత్తర గోదావరి గౌతమి నది తీర ప్రాంతం శ్రీరామ్నగర్ లో గల అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణ మహాదేవ ఆలయంలో గల కాల భైరవుని ఏడవ వార్షికోత్సవం డిసెంబర్ 12న నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు కాలేరి జనార్ధన్ తెలిపారు ఈ కార్యక్రమాలు వేద పండితులు విష్ణుభట్ల కీర్తి రాజశేఖర్ శర్మ ఆలయ అర్చకులు చండీ ఉపాసకులు విష్ణుభట్ల కీర్తి రాఘవ శర్మ, ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ పుణ్యవచనం ఆలయ శుద్ధి అభిషేకం మహా చండీయాగం కాలభైరవ హోమం పూర్ణ హృతి ప్రత్యేక అభిషేకాలతో పాటు మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు



## వైద్య విధాన పరిషత్ రద్దుచేసి వేతనాలు నెల చెల్లించాలి

**వైద్య ఉద్యోగుల సంఘ రాష్ట్ర ఉప కార్యదర్శి శ్రీనివాసచారి డిమాండ్**

ఖానాపూర్ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి ): రాష్ట్ర వైద్య ఉద్యోగుల సంఘ పిలుపుమేరకు డాక్టర్ నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆలస్యం అవుతున్న వేతనాలకు నిరసనగా అధికారులకు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉద్యోగుల సంఘ ఉప కార్యదర్శి కుమారం శ్రీనివాసాచారి మాట్లాడుతూ వైద్య విధాన పరిషత్ రద్దు చేసి, ఆ స్థానంలో డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ ఏర్పాటు చేసి, ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా వేతనాలు 010చెల్లించాలని ఏఐటియూసి ఈ సందర్భంగా అన్నారు 1986 వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న ఉద్యోగులందరూ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నా ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణింపక పోవడం బాధాకరమన్నారు వేతన సవరణ సంఘానికి వినతులు సైతం సమర్పించక లేకపోవడం,ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించకపోవడంతో బుధవారం 10వ తేదీ వరకు జీతాలు పొందలేక పోయామని ఆవేదన వ్యక్తం



చేశారు. పక్క రాష్ట్రం ఏ.పి.లో వైద్య విధాన పరిషత్ రద్దు చేసి, ఆ స్థానం లో డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసస్ ఏర్పాటు చేసారని , మన తెలంగాణ రాష్ట్రంలో కూడా అలాగే చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ వంశీ మాధవ్ డాక్టర్ వంశీ మాధవ్, డాక్టర్ స్వర్ణ రెడ్డి,ఎనిస్ని మేరీ గ్రేడ్ సూపర్వైజర్ సంగీత గ్రేడ్ సూపర్వైజర్ దేవదాయమని,మమత స్వరూప సహిన భాగ్యలక్ష్మి విజయ్ కుమార్ మాజీద్ తదితరులు సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధి కోసం వస్తున్న ఫుడ్ బాల్ గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించండి

మామడ డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి): నేడు జరుగుతున్న ఎన్నికలలో పోన్కల్ ప్రజలకు తెలియజేయునది ఏమనగా గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందాలంటే అభివృద్ధి కోసం మీ ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించి ఫుడ్ బాల్ గుర్తుపై ఓటు వేసి పోన్కల్ గ్రామ సర్పంచుగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిజెపి అభ్యర్థి కొండ్ర రాజు భాగ్య లక్ష్మీ అన్నారు. గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తాను ఎన్నికల బరిలో నిలిచింది మంచి లక్ష్యంతో గ్రామానికి ప్రజలకు సేవ చేయడం కోసమే నని పొన్కల్ గ్రామస్తులు నన్ను ఆశీర్వదిస్తే నిరంతరం వారికి అందు బాటులో ఉండి గ్రామానికి ఏ అభివృద్ధి పనులు కావాలో తెలుసుకొని అందరి సహకారంతో ముందుకెళ్లి అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా తారతమ్య బేధాలు లేకుండా పని చేసి అభివృద్ధి చేసి చూపిస్తా నని అన్నారు. మా తమ్ముడు స్వర్గీయులు కొండ్ర రవీంద్రర్ వారు అందించిన రాజకీయ స్ఫూర్తి తోనే సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని ఫుడ్ బాల్ గుర్తుకు ఓటు వేసి నన్ను నా వార్డు సభ్యులను ఆశీర్వదించి మెజారిటీతో గెలిపించాగారు.

# ఏకగ్రీవాల చూపు కేసీఆర్ వైపు

ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 10, (ప్రజా జ్యోతి): రాష్ట్రమంతటా గ్రామాల్లో ప్రజ లు కేసీఆర్ ని కోరుకుంటున్న నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో భాగంగా బుధవారం నెరడిగొం డ మండలంలోని వాంకిడి గ్రా మ పంచాయతీ సర్పంచ్ గా బండారి జ్యోతి భోజన్న, ఉప సర్పంచ్ గా కడవేని సాయి కృ ష్ణ తో పాటు వార్డు మెంబర్లుగా స్వశాంత్రియ, సాయి కృష్ణ, రో హిణి, ప్రభాకర్, కావేరి, బీమే శ్వరి, చిన్నయ్య, సాయి ప్రసా ద్ తెద్దు లను గ్రామస్తులు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని కలి సి వారు ఆశీర్వాదం తీసుకు న్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అని



ల్ జాదవ్ మాట్లాడుతూ పల్లె ప్రజలు మళ్ళీ కేసీఆర్ ని కోరు కుంటున్నారని దాని పట్లనే ఏక గ్రీవాలు జరుగుతున్నాయని అ న్నారు. కచ్చితంగా ప్రజల బ లంతో మళ్ళీ కేసీఆర్ ప్రభు త్వం రాబోతుందని అభివృద్ధి లో మళ్ళీ తెలంగాణ దూసుకె ళ్లడం ఖాయమని అన్నారు.

## సమస్య మగా ప్రాంతాల్లో వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి పర్యవేక్షణ

ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 10, (ప్రజా జ్యోతి): ఆదిలాబాద్ జిల్లాలో సమస్యా త్మక ప్రాంతాల్లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని నిరం తరం పర్యవేక్షించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం కలె క్టరేట్ సమావేశ మందిరం లో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లను ఆ యన పరిశీలించారు. ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. పౌరులందరూ ఓటు హక్కు వినియోగించాలని, తమ వెం ట 18 ఫోటో గుర్తింపు పత్రాల్లో ఏదైన ఒకటి వెంట తీసుకెళ్లా లనీ తెలిపారు. జిల్లాలోని 21 సమస్యాత్మక ప్రాంతాల్లోనీ



46 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టిం గ్ ద్వారా పోలింగ్ సరళినీ కలె క్టరేట్ సమావేశ మందిరం నుం డి పర్యవేక్షించడం జరుగు తుందని తెలిపారు. ఈ పరిశీలనలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమాలను పాటించాలి

- ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్
- పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల, 200 మీటర్ల వద్ద 163 బిఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు, ప్రజల గుమిగూడి ఉండరాదు,
- గుంపులు గుంపులుగా తిరగ రాదు
- సెల్ ఫోన్లు, వాటర్ బాటిల్స్, ఇంకు బాటిల్స్, పోలింగ్ కేంద్రాన్ని లోనికి అనుమతి లేదు
- పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించాలని, రెచ్చగొట్టే వాఖ్యలు, సోషల్ మీడియాలో గొడవలకు దారి తీసే లా పోస్టులు చేసిన వారిపై పోలీసు చర్యలు
- బయట వ్యక్తులు గ్రామాలలో, ఫంక్షన్ హాల్, లాడ్జ్ లలో, ఉండ రాదు
- ఎన్నికల తర్వాత అదే రోజు విజయోత్సవ ర్యాలీలు చేయరాదు
- సంబంధిత అధికారుల అనుమతి తో నిర్ధారించిన రోజు ని ర్వహించుకోవాలి
- విజయ అనంతరం అదే రోజు టపాకాయలు పేల్చరాదు



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 10, (ప్రజా జ్యోతి):** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మండలంలో జరిగే ప్రతి ఒక్క గ్రామంలో పోలీసులు సూచించిన నియమాలను పాటించాలని ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణం లో నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ప్రజలు ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు లో ఉంటుందని, 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటా యని వాటిని పాటించాలని, ప్రజల అనవసరంగా గుమిగూడి ఉండరాదని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, ఆయుధాలు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాల లోనికి అనుమతి ఇస్తారని తెలిపారు. తమ వెంట ఓటర్ ఐడి కార్డులను, గుర్తింపు కార్డులను తెచ్చుకోవాలని,వాట్సాప్ లో సోషల్ మీడియాలో ఇతరులకు రెచ్చగొట్టేలా కించపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని, గొడవలకు, అల్లర్లకు పాల్పడ కూడదని అన్నారు.ఎన్నికలు పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని, అధికారుల అనుమతితో నిర్ధారించిన రోజులలో అనుమతి తీసుకుని నిర్వహించుకోవాలి. విజయోత్సవ ర్యాలీలలో టపాకాయలు పేల్చరాదు. సున్నితమైన ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహిస్తూ ప్రజలలో పోలీసు ల పట్ల ధైర్యం నమ్మకం పెంపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినమైన చర్యలతో విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించవచ్చు అదేవిధంగా డబ్బు, మద్యం, బహుమతులు లాంటివి పంచే క్రమంలో పోలీసులకు సమాచారం అందించాలి, పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.

# నేడే తొలి విడత పోలింగ్

**ఆరు మండలాల్లో నిషేధాజ్ఞలు అమల్లోకి**

**మద్యం దుకాణాలు మూసి వేత**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 10, (ప్రజా జ్యోతి):** 11న తొలి విడత పోలింగ్ఆదిలాబాద్ జిల్లాలో గ్రామపంచాయతీ తొలి విడత ఎన్నికలు డిసెంబర్ 11వ తేదీ (గురు వారం) ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ, సిరికొండ, ఇచ్చోడ మండలాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, నిన్న సాయంత్రం 5:00 గంటలలోపు ప్రచారం ముగించారు. ప్రచారం ముగిసిన తరువాత బహిరంగ సభలు, ర్యాలీలు, మైక్ అనౌన్స్ మెంట్లు, మోటార్ షోలు వంటి ఏ విధమైన కార్యక్రమాలకు కూడా కఠినంగా నిషేధం విధించబడింది.ఎన్నికల ప్రశాంతత దృష్ట్యా, సంబంధిత ఆరు మండలాల్లో సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ ప్రకారం నిషేధాజ్ఞలు నిన్న సాయంత్రం 5 గంటల నుంచి అమల్లోకి వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఒకచోట గుమిగూడడం నిషేధం. శాంతిభద్రతల విషయం లో ఎటువంటి రాజీ ఉండదని హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ప్రచారం ముగిసిన వెంటనే,



ఆరు మండలాల్లోని మద్యం దుకాణాలు, బార్లు పూర్తిగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయన్నారు.డిసెంబర్ 11న పోలింగ్ అనంతరం, అదే, మధ్యాహ్నం తర్వాత మండల కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరగడంతో ఫలితాలు ప్రకటించబడతాయని తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాత వాతావరణంలో జరిగేందుకు అన్ని శాఖలు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలు గౌరవించి ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గ్రామ అభివృద్ధి కోసం వస్తున్న బ్యాట్ గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించండి




**లక్ష్మణ చాంద, డిసెంబర్ 11 (ప్రజా జ్యోతి):** నేడు జరుగుతున్న ఎన్నికలలో లక్ష్మణ చాంద ప్రజలకు తెలియజేయునది ఏమనగా గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందాలంటే అభివృద్ధి కోసం మీ ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి లక్ష్మణ చాంద గ్రామ సర్పంచుగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇండిపెండెంట్ అభ్యర్థి ఓస సుధారాణి మహేష్ అన్నారు. గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తాను ఎన్నికల బరిలో నిలిచింది మంచి లక్ష్యంతో గ్రామానికి ప్రజలకు సేవ చేయడం కోసమే నని లక్ష్మణ చాంద గ్రామస్తులు నన్ను ఆశీర్వదిస్తే నిరంతరం వారికి అందు బాటులో ఉండి గ్రామానికి ఏ అభివృద్ధి పనులు కావాలో తెలుసుకొని అందరి సహకారంతో ముందుకెళ్లి అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా తారతమ్య బేధాలు లేకుండా పని చేసి అభివృద్ధి చేసి చూపిస్తా నని అన్నారు. మా మామయ్య ఓస భీమన్న వారు అందించిన రాజకీయ స్ఫూర్తి తోనే సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని బ్యాట్ గుర్తుకు ఓటు వేసి నన్ను నా వార్డు సభ్యులను ఆశీర్వదించి మెజారిటీతో గెలిపించాలని కోరు విజ్ఞప్తి చేశారు.

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను కలిసిన ఏకగ్రీవంగా ఎన్నికైన రాయిగూడ గ్రామ పంచాయతీ పాలక వర్గం

**సన్మానించి సత్కరించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**సిరికొండ, డిసెంబర్ 10, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని రాయిగూడ గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గం సభ్యులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను మంగళ వారం రాత్రి మర్యాద పూర్వకంగా కలిశారు. రాయిగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా పెందూర్ లక్ష్మణ్ ను ఉప సర్పంచ్ జుగ్నక్ లక్ష్మన్, వార్డు సభ్యులు లక్ష్మీబాయి, దేవ్ బాయి, రేణుక బాయి, మంజుల బాయి, లక్ష్మణ్ లను వార్డు మెంబర్లుగా గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏక గ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ పెందూర్ లక్ష్మణ్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని కలిశారు. ఈ ఏక గ్రీవంగా గా ఎన్నికైన సర్పంచ్ ను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించి అభినందించారు. గ్రామ అభివృద్ధికి అండగా ఉంటానని తెలిపారు వీరితో పాటు మాజీ సర్పంచ్ జగ్నాక్ కృష్ణా, గ్రామ పటేల్ పంద్రం హనుమంతు, సిడాం మదన్,పంద్రం శ్రీకాంత్, లక్ష్మణ్, సిడం మనోహార్, హనుమంతు తదితరులు ఉన్నారు.



# ఎన్నికలలో ఓటర్లకు డబ్బు పంచుతున్న వ్యక్తిపై కేసు నమోదు

**నార్నూర్, డిసెంబర్ 10, (ప్రజా జ్యోతి):** పంచాయతీ ఎన్నికల%-%2025 నేపథ్యంలో ఓటర్లకు డబ్బులు పంచుతూ ఎన్నికల నియమా వళిని ఉల్లంఘించిన వ్యక్తిపై నార్నూర్ పోలీసుస్టేషన్ లో క్రై.ఎన్ %శీ%.134/2025 తో పంచాయతీ రాజ్ చట్టం కింద కేసు నమోదు చేయబడింది అని నా ర్నూర్ సీఐ అంజమ్మ తెలిపా రు.10 అర్ధరాత్రి 00:30 గం టశలకు రాథోడ్ సోరాజీ, డి ప్యూటీ తహసీల్దార్, ఐటిడిఏ ఉట్నూర్ ఎఫ్ ఎస్ టి- ఎస్ టి టీం ఇన్‌చార్జి, నార్నూర్ %ఖీు% విధుల్లో ఉన్న సమయంలో, నార్నూర్ గ్రామంలోని ముస్లిం వాడ పరిసరాల్లో ఓటర్లకు డ బ్బులు పంచుతున్న వ్యక్తి ఉన్నాడనే విశ్వసనీయ సమాచారం అందింది. తక్షణమే ఆయన తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని,అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తిని చెక్ చేయగా, అతడి వద్ద ?10,000/- (?200 నోట్లు) లభించాయి అని, విచారణలో అతను తన గుర్తింపును ఆడే సురేష్(43) %వా/శీ% ధూల్ సింగ్, విజయనగర్ కాలనీ, నార్నూర్ గా వెల్లడించాడు. అతను తన భార్య సర్పంచ్ గెలవడానికి ఓటర్లకు డబ్బులు పంచుతున్నట్లు అంగీకరించాడు. అతని వద్ద ఉన్న ?10,000/- నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్వాధీనం చేసిన మొత్తాన్ని సురక్షితంగా సంబంధిత అధికారులకు అప్పగించారు. ఎన్నికల ప్రలోభాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రలోభాలకు గురి చేస్తున్న, ప్రజలకు డబ్బులు, మద్యం, బహుమతులు లాంటివి పంచిన చట్టరీత్యంగా నేరంగా పరిగణించి వారికి చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

# పంచాయితీ ఎన్నికలకు పోలీ సు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 10, (ప్రజా జ్యోతి):** గ్రామపంచాయతీ ఎన్నికలకు జిల్లా పోలీసు వ్యవస్థ పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. జిల్లా వ్యా ప్తంగా మొదటి విడతలో భాగంగా 6 మండలాలలో ఎన్నిక లు జరగనుండగా అందులో 39 క్లస్టర్లు, 34 రూట్ లతో, 166 గ్రామాల లో 225 పోలిం గ్ లొకేషన్ లో ఎన్నికలు జరగ నున్నాయి. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 938 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట మైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపా రు. ఇప్పటివరకు జిల్లా ఎస్పీ స్వయంగా 38 గ్రామాల లో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి, ప్రజలను ఓటు హక్కు పై అవ గాహన కల్పించి నిర్భయంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని, ప్రలోభాలకు గురి కాకూడదని తెలిపారు. బుధ వారం నుండి పోలింగ్ స్టేషన్ లపరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉం టుందని, ప్రజలు గుమ్మిగూడి ఉండకుండా, గొడవలకు అల్లర్ల కు దారి తీయకుండా ప్రశాంతం గా ఓటు హక్కును వినియోగిం చుకొని ఇళ్లకు చేరుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో సమస్యలు సృష్టించేటటు వంటి వారిని, ఎన్నికలను గొడ వలు సృష్టించే వారిని 598 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 20 మంది వద్ద ఉన్న ఆయుధాలను సేఫ్ డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. ఈ బందోబస్తు నందు ఫారెస్ట్, టీజీఎస్పి, ఎ సి టిపిసి సిబ్బంది పాల్గొంటున్న ట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మూడు విడతలలో 128(40 మొదటి విడత) క్రిటికల్ పో లింగ్ లొకేషన్స్ ఉండగా అందులో ప్రత్యేకంగా స్పెషల్ పార్టీ బలగాలచే బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి సమాచార వ్యవస్థ లేనటువంటి 31(10 మొదటి విడత) షాడో ఏరియాలలో ప్ర త్యేకంగా కమ్యూనికేషన్ వ్యవ స్థ ద్వారా విహెచ్ఎఫ్ సెట్లను ఏర్పాటు చేయడం జరిగింది. బందోబస్తు ప్రక్రియలో పోలింగ్ స్టేషన్లో,



క్లస్టర్లలో, రూట్ మొబై ల్స్ లో, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటుచేసి ఎ న్నికల ప్రక్రియను ప్రశాంత వా తావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టిన ట్లు తెలిపారు. ఈ బందోబస్తు నందు ముగ్గురు అదనపు ఎ స్పీలు, నలుగురు డిఎస్పీలు, 21 మంది సీఐలు, 48 ఎస్సై లతో, మహిళా సిబ్బంది, హెూం గార్డ్స్, రిజర్వ్ సిబ్బంది, సా యుధ సిబ్బంది, స్పెషల్ పార్టీ బలగాలచే బందోబస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. దప్రచారాలు ముగిసి న సందర్భంలో బయట వ్యక్తు లు గ్రామాలలో ఉండరాదు. ఎ లాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసుల కు తెలియజేయాలని, గొడవల కు, అల్లర్లకు పాల్పడకూడదు. ఎట్టి పరిస్థి తుల్లోనూ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కఠి నమైన చర్యలతో విధులను ని ర్వర్తిస్తుందని తెలిపారు. ఎలాం టి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసు సహా యాన్ని సంప్రదించవచ్చు అదే విధంగా డబ్బు, మద్యం, బ హుమతులు లాంటివి పంచే క్రమంలో పోలీసులకు సమా చారం అందించాలి, పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసుకుం టారని తెలిపారు.

# గెలుపే లక్ష్యంగా ముందుకు కొనసాగుతున్న వనిత ధర్మపురి

**లోకేశ్వరం, డిసెంబర్ 10,ప్రజా జ్యోతి :** మన్మద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న మిరియాల వనిత ధర్మపురి (ఫుట్ బాల్) గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.గ్రామ అభివృద్ధి లక్ష్యమని గ్రామ ప్రజల సహకారంతో అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. కులమత బేధాలు లేకుండా ఐక్యత అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రేమించడమే తప్ప ద్వేషించడం తెలియని నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు. గ్రామ ప్రజలు, యువకులు, కుల సంఘాలు అభిమానులు,పింఛన్ దారులు అండగా ఉన్నారనీ భారీ మెజారిటీ తో గెలిపించలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేసారు.




# అకారణంగా న్యూసెన్స్ చేసిన యువకుడి పై కేసు నమోదు

**ఆదిలాబాద్ టౌన్, డిసెంబర్ 10, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ టూ టౌన్ పరిది లో అకారణంగా హంగామా, న్యూసెన్స్ చేసిన యువకుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ కే.నాగరాజు తెలిపారు. విద్యా నగర్ కు చెందిన ఎల్టి సన్నిరెడ్డి బయట గొడవ పెట్టుకొని పీ ఎస్ కు వచ్చి ఫిర్యాదు చేయ టానికి గత రాత్రి వచ్చాడన్నా రు. పోలీసు స్టేషన్ లో మద్యం మత్తులో న్యూసెన్స్ చేయటం తో కేసు నమోదు చేసి బుధ వారం రిమాండ్ కు తరలించి నట్లు పేర్కొన్నారు.



# ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నిరుద్యోగులను మోసం చేసిన మరో మహిళ అరెస్ట్ రిమాండ్

టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె. నాగ రాజు

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 10, (ప్రజా జ్యోతి):** అనంత ఈ-సొల్యూషన్ లో ఉ ద్యోగాలు ఇప్పిస్తానంటూ నిరు ద్యోగులను మోసం చేసిన కేసు లో ఆదిలాబాద్ టూటౌన్ పోలీ సులు మరో నిందితురాలు మంజులను బుధవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించా రు. దాదాపు 50 మంది నిరు ద్యోగులకు ఉద్యోగాలు ఇప్పి స్తామంటూ నమ్మించి వారి నుంచి రూ.50లక్షలకు పైగా నిందితులు వసూలు చేశారు. ఆదిలాబాద్ పట్టణం తిలక్ నగర్ కు చెందిన బాధితుడు మెస్రం ఉమేష్ జులైలో పోలీసు లకు ఫిర్యాదు చేయగా అప్ప ట్లోనే బోథ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కోవ విఠ ల్ ను నిందితునిగా పోలీసులు గుర్తించి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు టూటౌన్ ఇ న్స్పెక్టర్ కే.నాగరాజు తెలిపా రు. తాజాగా మరో నిందితురా లు మంజుల (జనగాం జిల్లా) ను బుధవారం అరెస్టు చేసిన ట్లు పేర్కొన్నారు. ఈ కేసులో మరో ప్రధాన నిందితుడు మ ధుకిరణ్ పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలిస్తున్నట్లు తె లిపారు. నిరుద్యోగులు ఎవరూ ఇలా ఉద్యోగాల వంకతో డ బ్బులు ఇచ్చి మోసపోవద్దని ఆయన సూచించారు. ప్రభు త్వ, ప్రైవేటు ఉద్యోగాలకు సైతం ప్రకటనలు వెలువడు తాయని, దరఖాస్తులు చేసుకొ ని పరీక్షలు రాశాక ప్రతిభ ఉన్న వారికే ఉద్యోగాలు వరిస్తాయ న్నారు. ఉద్యోగాల వంకతో మోస పోయిన వారుంటే ఫిర్యా దు చేయాలని సూచించారు.

# సైలెన్స్ పీరియడ్ లో ఎన్నికల ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**నిబంధనలను ఉల్లంఘించిన సర్పంచ్ అభ్యర్థి భర్త పై కేసు**

**ఎఫ్ ఎస్ టి ఫిర్యాదుతో ఇంద్ర వెల్లి పోలీస్ స్టేషన్ లో కేసు**

**నిబంధనలకు విరుద్ధంగా ధర్మ సాగర్ గ్రామంలో ప్రజలతో స మావేశం ఏర్పాటు**

**ఇంద్రవెల్లి ఎస్ఐ ఈ సాయన్న**

**ఇంద్రవెల్లి, డిసెంబర్ 10, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం మల్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోనీ ధర్మ సాగర్ లో బుధవారం సైలెన్స్ పీరియడ్ కొనసాగుతుండగా నిబంధనలకు విరుద్ధంగా హ నుమాన్ మందిరం సమీపాన ఆవరణలో కొంత మంది తో క లిసి సర్పంచ్ అభ్యర్థి భర్త కనక దుండిరావు ప్రచారం నిర్వహి స్తుండగా విశ్వసనీయ సమా చారం మేరకు ఎఫ్ ఎస్ టి టీం తనిఖీ చేయడం జరిగిందని, ఎ ఫ్ ఎస్ టి టీం ఫిర్యాదు మేరకు ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ లో కే సు నమోదు చేయడం జరిగిం దని ఎస్ఐ ఈ సాయన్న తెలి పారు. నిబంధనలకు విరుద్ధం గా ప్రవర్తించిన వారిపై చట్ట ప్ర కారం చర్యలు తీసుకోబడతా యని హెచ్చరించారు. నిబంధ నలకు విరుద్ధంగా ప్రచారం చేయకూడదని, డబ్బులు, మద్యం, బహుమతులు లాం టివి అందించడం చట్టరీత్యా నేరమని తెలిపారు.



# 100% పోలింగ్ నమోదుకు కృషి చేయండి

**జిల్లా కలెక్టర్ రాజర్షి**

**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 10, (ప్రజా జ్యోతి):** వంద శాతం పోలింగ్ నమోదు కు అధికారులు సమన్వయం తో పని చేయాలని జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం ఇచ్చో డ, సిరికొండ మండల కేంద్రా ల్లోని మొదటివిడత గ్రామపం చాయతీ ఎన్నికల పోలింగ్ సా మాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయ న కేంద్రాల్లో సిబ్బందికి సూచన లు ఇస్తూ, అధికారులు సమ న్వయంతో పనిచేసి పోలింగ్ వందశాతం జరిగేలా చూడాల న్నారు. బ్యాలెట్ బాక్స్, పోలిం గ్ సామాగ్రిని పరిశీలించుకోని ఏమైనా పొరపాట్లు ఉంటే మా స్టర్ ట్రైనర్, అధికారుల సహా యంతో సరిదిద్దుకోవాలని తెలి పారు. ఓటర్ల సహాయార్థం పో లింగ్ కేంద్రాల వద్ద సహాయ కేం ద్రాలు ఏర్పాటు చేసి పంచాయతీ కార్యదర్శి, బూత్ స్థాయి అధికారులను నియమించడం వివరించారు. పోలింగ్ నమో దు వివరాలను ఎప్పటిక ప్పు డు అందించాలని, వివరాలను టి%-%పోల్ యాప్ లో పొందు పరచడం జరుగుతుందని తెలి పారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ కి సీల్ వేసి ఏ జెంట్లు సంతకాలు స్వీకరించా లని అన్నారు. స్టేజ్ %-%2 రిట ర్నింగ్ అధికారులు మధ్యా హ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రా రంభించి, పారదర్శకంగా, ప్ర శాంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, శిక్ష ణ నోడల్ అధికారి మనోహర్, డీఎల్పీఓ ఫణీందర్, ఇచ్చోడ, సిరికొండ మండలాల తహసీల్దార్లు జాదవ్ రమేష్, తుకా రాం ఎంపీడీవో నరేష్, రాయిస్ఉల్ల, రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది, పాల్గొ న్నారు.



## నేడు అగ్నిపరీక్ష!

అభ్యర్థులు ప్రచారంలో ఎన్నో వాగ్దానాలు ఇచ్చారు.రోడ్లు,డ్రైనేజీలు,పల్లెల్లో సీసీ రోడ్లు,తాగునీటి సమస్యలు,అర్బన్ వరకూ పట్టణాల్లా అభివృద్ధి చేస్తామన్న మాటలు%ొ%కానీ నేడు ఓటరు ఎదుట నిలబడేది ఒక్క ప్రశ్న.“ఇన్నాళ్లుగా నిజంగా ఎవరు మా వెంట నిలబడ్డారు?”ఏ గుర్తుపై ఎవరు విజయం సాధిస్తారు అనేది కొన్ని గంటల్లో తేలిపోతుంది.రాజకీయ నాయకులు ప్రచారంతో మైమరచినా ఓటరు మాత్రం మౌనంగా చూసిమోసం చేసిన వారిని మట్టిపాలు చేసే తీర్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడు.

# అమెజాన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసం చేసిన మహిళ అరెస్టు

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 10, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ లోని కొలిపురా కాలనీ కి చెందిన తన్నీరు హేమావతి (41) గత నెల 28 న సాయంత్రం 6:00 గం టలకు ఆదిలాబాద్ కు చెందిన బాధితురాలు కుర్మిల్ల ప్రకాశిత ఏ ప్రణాలీ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా విచా రణ చేపట్టి కేసు నమోదు చేసి న్నట్లు వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్ తెలిపారు. ఈ నెల మేలో తన మేనత్త సునిత కు ర్మిల్లను సంప్రదించగా అమె జాన్ కంపెనీలో చాట్ ప్రాసెసర్ జాబ్స్ ఉన్నాయని, తనకు తె లిసిన ఓ మేడం ఉద్యోగాలు కల్పిస్తుందని చెప్పింది. దీంతో ఫిర్యాదుదారుతో పాటు ఆమె స్నేహితులైన, పని కంటి వారి సహితి, గుమ్ముల లత వారికి కూడా ఉద్యోగం ఉంటుందని చెప్పడంతో వారు ఉద్యోగం చేయడానికి డబ్బులు ఇవ్వడాని కి అంగీకరించారని తెలిపారు.వీరందరూ కలిసి 11 న నయా రా పెట్రోల్ బంక్ సమీపంలోని ఓ టైలర్ షాప్ పైన ఉన్న ఆఫీస్ కు తీసుకెళ్లి నిందితురాలు అయిన తన్నేరు హేమావతి (45) పరిచయం చేసి ఆమెను కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలిని అని నమ్మించారు.ఆమెని విశ్వసించిన బాధి తులు ?2,25,000/- మొత్తాన్ని విడతలవారీగా ఇచ్చారు. అ యితే ప్రతిసారీ రేపు, ఎల్లుండి అంటూ ఉద్యోగాలు కల్పించక పోవడంతో, చివరకు ఉద్యోగా లు లేవు, చేయగలిగితే చేసు కోండి అంటూ హేమా వతి త న్నేరు బెదిరించినట్లు ఫిర్యాదు లో పేర్కొన్నారు. బాధితుల ఫి ర్యాదు ఆధారంగా సంబంధిత నిందితులుపై కేసు నమోదు చే సి దర్యాప్తు చేసి బుదవారం నిందితురాలని అరెస్టు చేయ డం జరిగిందని తెలిపారు. ఇ లాంటి మోసపూరిత ఉద్యోగ ప్రకటనలను నమ్మరాదని, డ బ్బులు ఇవ్వటానికి ముందు త ప్పని సరిగా పరిశీలించుకోవా లి అని ప్రజలకు విజ్ఞప్తి చేశా రు.





